# సింగరేణి మెయిన్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఏఐటీయుసి ఆధ్వర్యంలో సీఎంఓకు వినతి



కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ , సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన పని భారం కనుగునంగా రోజువారి విధులకు తీసుకునే కార్మికుల సంఖ్యను పెంచాలని,రక్షణ చర్యలు చేపట్టాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే. డబ్ల్యూ. కిష్టాఫర్ లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న హౌస్ కీపింగ్ , క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు అరకోర మస్టర్లతో, చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి నెలకు కనీసం 26 మాస్టర్లు వచ్చేటట్లుగా చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు పెరుగుతున్న పని భారంను పరిగణలోకి తీసుకోవాలని,వారికి మెరుగైన వైద్యం,సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,విజయ్,రమేష్, రాంబాబు,లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎస్టీ వర్గీకరణకై తుడుం దెబ్బ బహిరంగ సభ.



బయ్యారం, ఎన్ 45 న్యూస్ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో గురువారం జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు.బుధవారం సభకు సంబందిత వివరాలు గురించి తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా,ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క,కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ,పోదెం వీరయ్య,గుమ్మడి నరసయ్య, మందకృష్ణ మాదిగ ఇతర ఆదివాసి ముఖ్య నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు.బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసిల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,జీల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్,జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయండి.

బయ్యారం,ఎన్ 45 న్యూస్, ఈనెల 27న హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తి మండలంలో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ బారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పోతుగంటి గణేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న ప్రజల ఆకాంక్షలు,కోరికలు ఎక్కడ నెరవేరలేదని రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని,మండలంలో అధిక సంఖ్యలో ప్రజలు,పార్టీ అభిమానులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు,సంపత్,ఉదయ్,తదితరులు తెలిపారు.



# 37 నంబర్ గేట్ యథావిధిగా కొనసాగాలని వినతి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్):పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం లో అండర్ గ్రౌండ్ పూర్తి అయ్యి నందున 37 నెంబర్ గేట్ తొలగించే నిర్ణయం రైల్వే తీసుకున్నందున ఆ నిర్ణయం కి వ్యతిరేకంగా గేటు ముసివేత నిలిపి వేయాలని కొత్తపల్లి గ్రామ ప్రజలందరూ గ్రామ పంచాయతీ తీర్మానం చేసి కాపీ రైల్వే డిపార్ట్మెంట్ కి పంపాలని బుధవారం రోజున గ్రామ కార్యదర్శి కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 37 గేటు మూయడం ద్వారా పాఠశాలల విద్యార్థులకు మరియు గ్రామస్తులకు వ్యవసాయ పనుల నిమిత్తం వచ్చే వారికి వ్యాపారవేత్తలకు తీవ్ర ఇబ్బంది ఉంటుందని గేటు మూసివేసే కార్యక్రమాన్ని నిలిపివేసి యథావిదంగా గేటు తెరవాలని గ్రామస్తులు కోరారు .ఈ కార్యక్రమంలో బాలసాని. క్రాంతి లెనిన్, పల్లె. సదానందం , ఎలబోతారం. శంకర్, సబ్బు. సతీష్, నెత్తెట్ల. బాపు, మెట్టు. రాజేందర్, ఈరవేణి. రాజేందర్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాడు -నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య హయాంలోనే ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి


## -గడచిన పదేళ్లలో ఇల్లందు మున్సిపాలిటీలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మించలేదు

## -కాంగ్రెస్  టికెట్ ఇవ్వకపోతేమాజీ ఎమ్మెల్యే హరిప్రియ టీచింగ్ కే పరిమితం



ఇల్లందు అర్బన్( దొడ్డ రాజు) (ఎన్ 45 న్యూస్)బంగారు తెలంగాణలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య నాడు బి ఆర్ ఎస్ లోకి చేరి కోట్ల రూపాయల నిధులు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి తెచ్చారని, నాడు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెచ్చిన నిధులను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో కమిషనర్లకు కక్కుర్తి పడి  నాసిరకంగా రోడ్ల నిర్మాణాల చేపట్టారని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ,నియోజకవర్గం నేత మడుగు సాంబమూర్తి అన్నారు.ఈ మేరకు బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ  గడిచిన పదేళ్లలో బి ఆర్ ఎస్   హయాంలో ఇల్లందు మున్సిపాలిటీ ఒక్క బెడ్ రూమ్ కూడా నిర్మించ లేదన్నారు .కాంగ్రెస్ పార్టీని విమర్శించేటప్పుడు తమ నేపథ్యం ఎక్కడి నుంచి ప్రారంభమైందో గుర్తు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కు సూచించారు .నాడు- నేడు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాయంలోనే జరిగిందన్న విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు.2014లో ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాడు నేడు ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం రూ కోట్ల నిధులు తెచ్చిన విషయాన్ని మరిచి అంతా తామే నియోజకవర్గ అభివృద్ధి చేసినట్లు ప్రగల్భాలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని వారు ఎద్దేవ చేశారు. దాచుకున్న దోచుకున్న లక్షల రూపాయలను ఖర్చుపెట్టి వేలమంది జనంను తమ పార్టీ బహిరంగ సభలకు తరలించకపోయిన తాము ఏమి పట్టించుకోమని అన్నారు. ఒకనాడు సింగరేణి పుట్టినిల్లు ఇల్లందును కాపాడేందుకు మూతపడుతున్న 21 ఇంక్లైన్ భూగర్భ గని తమ పై నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి కొంతకాలం జీవితకాలం పెంచే విధంగా కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే కోరం కనకయ్యకే దక్కిందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాడు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే హరిప్రియ టీచింగ్   పరిమితమయ్యేదని, ఒక్క రూపాయి ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నిస్వార్థంగా పనిచేసే ఎమ్మెల్యేగా గెలిపిస్తే అది మరిచి నేడు కాంగ్రెస్ పార్టీని నాయకులను విమర్శించడం తమ విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఏదన్నపల్లి అనసూర్య అనసూయ కాంగ్రెస్ నేతలు వత్స వెంకటేశ్వర్లు సిహెచ్ శ్రీనివాస్  సూర్యం గుండం పల్లి సతీష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# జీవో నెంబర్ 76 ను పునరుద్ధరించాలని తహసిల్దార్ కి వినతి



ఇల్లందు(ఎన్ 45 న్యూస్)–ఇల్లందు జీవో నెంబర్ 76 ఇండ్ల క్రమబద్ధీకరణ జీవోనుపునరుద్ధరించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.  యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ. సింగరేణి ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు గానీ రిజిస్ట్రేషన్, లేని పరిస్థితి నుండి గత ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా ఇల్లందు పట్టణంలోని ఇండ్ల యజమానులు ఆన్లైన్ చేసుకొని కొంతమంది పట్టాలు పొందినారు. ఇంకా మిగిలిపోయిన వారు చాలామంది డిడీలు కట్టి ఉన్నారు. వారికి కనబబద్దీకరణ పట్టాలు తీసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. జిల్లా అధికారులు ఎమ్మెల్యే గారు జోక్యం చేసుకొని 76 జీవో కి దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెవెన్యూ వారి ద్వారా ఇళ్ల పట్టాలు, ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా జిల్లా మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, జీవో 76ను పునరుద్ధరించే విధంగ చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు, ఎస్ డి రంజాన్, వేముల గురునాథం కొత్తపల్లి రఘు టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు